ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 21 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 1 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## తొమ్మిది మంది మావోల హతం



2లో..

# భారత్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్



- అబద్దాలు, ఓటుబ్యాంక్ రాజకీయాలు
- బిజెపి పదేళ్లలో దేశం ఎంత అభివృద్ది
- రాష్ట్రంలో బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
- డబుల్ ఆర్ ట్యాక్స్‌తో కాంగ్రెస్ వసూళ్లు
- మరోమారు బిజెపికి ఓటేస్తే మరింత అభివృద్ది
- మెదక్ ప్రచారంలో ప్రధాని మోడీ పిలుపు

మెదక్, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఎన్నికల వేడి కొనసాగుతూనే ఉంది. ఎన్నికలకు మరికొన్ని రోజులే సమయం ఉండటంతో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచేశాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేశారు. తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి నేతలు తెలంగాణలో వాలిపోతున్నారు. ఇప్పటికే కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా.. తాజాగా మోదీ విచ్చేశారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ భారత్‌ను కాంగ్రెస్ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని ఆరోపించారు. భాజపా ఎన్నికల ప్రచారంలో మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ..మిగతా 2లో






# పదేళ్లలో తెలంగాణకు ఇచ్చింది గాడిదగుడ్డు

**అధికారం కోసం రాముడినీ వదలని బిజెపి**

**తెలంగాణ ఏర్పాటునే విమర్శించిన మోడీ**

**రిజర్వేషన్ల రద్దుకు కుట్ర పన్నుతున్నారు**

**కరీంనగర్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు**

కరీంనగర్, హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం) :పదేళ్లలో తెలంగాణకు మోడీ ఇచ్చింది..గాడిద గుడ్డు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం కోసం బిజెపి..రాముడిని కూడా వదలటం లేదని విమర్శించారు. కళ్యాణం జరగకముందే అక్షింతలు పంచి శ్రీరాముడిని అవమానించారని బిజెపిపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ..మిగతా 2లో

# అమిత్ షాను ఆవరించిన కేసీఆర్ ఆత్మ

**అందుకే ఢిల్లీ పోలీసులను పంపారు.. తెలంగాణకు పట్టిన చీడ కేసీఆర్**

**దేశంలో జరగబోయేవి ఫైనల్స్.. ఇందులో కాంగ్రెస్‌ను గెలిపించాలి**

**బిఆర్ఎస్, బిజెపిల మధ్య అవగాహన ఉంది.. పరకాల జనజాతర సభలో రేవంత్ రెడ్డి**

2

# టెన్త్ ఫలితాలు విడుదల

**ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు**

**మళ్లీ అమ్మాయిలదే హవా**

**నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్**

**జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు**



హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. బాలురు కంటే 3.81 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రైవేట్ విద్యార్థుల్లో 49.73 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వీరిలో బాలురు 47.40 శాతం, బాలికలు 54.14 శాతం ..మిగతా 2లో

# కర్నాటకలో జెడిఎస్ సంచలన నిర్ణయం



**లైంగిక ఆరోపణలపై రేవణ్ణ సస్పెన్షన్**

**సిట్ విచారణను స్వాగతించిన కుమారస్వామి**

**నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్**

బెంగళూరు, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళ వారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి ..మిగతా 2లో

# అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ పార్టీ నిర్మాణం



**పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు**

**అయినా మళ్లీ అబద్దాలతో మోసం చేసే యత్నం**

**కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క**

ఖమ్మం, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): పదేళ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలపై స్పందించకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతున్నారని మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలపై ఇంతవరకు స్పందించలేదన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి ..మిగతా 2లో

# రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

**నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 45.4 డిగ్రీలు**

హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. భానుడు నిప్పులు కక్కుతున్నాడు. మండే ఎండలకు తోడు ఉక్కపోతకు ప్రజలు ఉకిరిబికిరి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా దాదాపు ఐదు డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ప్రమాద హెచ్చరిక స్థాయి 45 డిగ్రీల మారును దాటి ఎండలు మండుతున్నాయి. ఏడు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాలోని మాటూరు, తిమ్మాపురంలో 45.1 డిగ్రీలు, నిడమనూరు, కామారెడ్డిగూడెంలో 44.8, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 45.3 , ములుగు జిల్లా మంగపేటలో 45.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లేగొరి మండలం రాగొంలో 45.2, ఖమ్మం జిల్లా చింతకానిలో 45.1, వనపర్తి జిల్లా పాన్గల్‌లో 45.1, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసిం ది. మహబూబాబాద్, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో 44.9 డిగ్రీల ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మం, ములుగు జిల్లాల్లో వడగాలులు వీచినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. దేశంలోనే అత్యధిక ..మిగతా 2లో





# కాంగ్రెస్ కాదు స్కాంగ్రెస్

## ఆ పార్టీ అవినీతి దేశమంతా తెలుసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం మాట్లాడారు. బస్‌యాత్రలో యాత్రలో భాగంగా కొత్తగూడెంకు బయలుదేరిన సమయంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇంత వరకు అమలు చేయలేదన్నారు. రైతుబంధుపై కాంగ్రెస్ సర్కారు మాట తప్పిందని విమర్శించారు. ఇంత వరకు రైతుబంధు ఇవ్వలేదని.. కాంగ్రెస్ సర్కారుపై అన్నదాతలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలపై తమ పోరాటం కొనసాగుతుందన్నారు. దేశంలో రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి దేశం మొత్తం తెలుసని.. కాంగ్రెస్ కాదు.. స్కాంగ్రెస్ పార్టీ అంటూ విమర్శించారు. దేశంలో పాంతీయ పార్టీల బలం పెరుగుతుందన్నారు. కేంద్ర సర్కారు ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలదే ముఖ్యపాత్ర అని స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఎక్కడుందని ప్రశ్నించారు. ఎన్డీయేకు 200కి మించి సీట్లు ..మిగతా 2లో

# అభయ హస్తం.. పేదల నేస్తం




శివరాంపల్లిలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం
### జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్

రాజేంద్రనగర్,ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని హస్తం పేదల నేస్తం అని జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శివరాంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్,రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒక్క ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఆయా బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ మేరకు కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆస్తులను అమ్మి ప్రైవేటు అంబాని అదానిలకు కట్టబెడుతుందని అన్నారు.కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేస్తేనే దేశ,రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ ప్రచారంలో మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ ( డేవిడ్),ఎర్ర బొడ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్,భరత్ రెడ్డి,సాయి ముదిరాజ్,బుద్వేల్ గ్రామ అధ్యక్షుడు కోరని శ్యామ్,పెండ్యాల శ్రీధర్,సి. హెచ్. అమర్నాథ్,కోరని నరేందర్,కోరని పాండు,మహిళ నాయకురాలు ఉమామహేశ్వరి,గుంటి ఝాన్సీ,ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..

## భారత్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...



ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించారు. ' కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో, పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో అందరూ చూశారు. కాంగ్రెస్ ఎప్పుడూ అబద్దాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు, అవినీతి చేస్తుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచ సూత్రాలతో పాలన చేస్తుంది. ఆ పంచ సూత్రాలు.. అవినీతి, అబద్దాలు, మాఫియా, కుటుంబ పాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావాలని ఆ పార్టీ చూస్తోంది. ఆర్ఆర్ఆర్ సినిమా సూపర్ హిట్ అయిన సంగతి మీ అందరికీ తెలుసు. ఈరోజు తెలంగాణలో డబుల్ 'ఆర్' ట్యాక్స్‌పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వ్యాపారులు, గుత్తేదార్లు దొడ్డిదారిలో ఈ ట్యాక్స్ కడుతున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా వల్ల ప్రపంచమంతా గర్వపడితే.. డబుల్ ఆర్ ట్యాక్స్‌తో దేశం సిగ్గుపడుతోంది. పారిశ్రామిక వేత్తల నుంచి వసూలు చేస్తున్న ఆర్ఆర్ ట్యాక్స్‌తో దిల్లీకి కప్పం కడుతున్నారు. గతంలో భారాస ఎలా అవినీతికి పాల్పడి తెలంగాణను దోచుకుందో.. ఇప్పుడు కాంగ్రెస్ అదే పని చేస్తోంది. దీనికి అడ్డుకట్ట పడాలంటే భాజపా అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పొరపాటున కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మన వారసత్వ సంపద నుంచి కొత్త ట్యాక్స్ వసూలు చేస్తామంటున్నారు. తల్లిదండ్రులు సంపాదించిన దాంట్లో నుంచి 55శాతం ఆస్తి మన పిల్లలకు దక్కకుండా కాజేసేందుకు కుట్రలు పన్నుతోంది. ఇలాంటి భయానక నిర్ణయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాళేశ్వరం అతిపెద్ద కుంభకోణం. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారాస దోచుకుందని అప్పుడు ప్రతిపక్షంలోఉన్న కాంగ్రెస్ ఆరోపించింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ భారాసను కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. అవినీతిలో ఈ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. రైతులను భగవత్ స్వరూపులుగా భాజపా చూస్తోంది. తెలంగాణలో 100 రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి కాంగ్రెస్ రైతులను మోసం చేసింది. వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామన్న ఆ పార్టీ హామీ నెరవేరలేదు. పేదలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలని కాంగ్రెస్ చూస్తోంది. హైదరాబాద్‌లో పండుగలు జరుపుకోవాలంటే ఎన్నో ఆంక్షలు. ఓ వర్గం వారి ఓట్ల కోసం మిగతవావారిని ఇబ్బంది పెడుతున్నారు. తెలంగాణను మొన్నటి వరకు భారాస దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది. అయోధ్యలో రామమందిరం 500 ఏళ్ల భారతీయుల స్వప్నం. దిల్లీలో పటిష్ఠమైన ప్రభుత్వం లేక ఇన్నాళ్లూ ఆకల సాకారం కాలేదు. మీ అందరి సహకారంతో, మీరు వేసిన ఓటుతో అయోధ్యలో భవ్యమైన దివ్యమందిరం నిర్మాణం సాధ్యమైంది. మీరు వేసే ఒక్కొక్క ఓటుతో మీ కలలు సాకారం చేస్తాం అని అన్నారు. ఉమ్మడి ఏపీలో 2004-09లో రికార్డు స్థాయిలో కాంగ్రెస్ ఎంపీలను గెలిపించారు. కానీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను ఆ పార్టీ ఏవిధంగా కాలరాసిందో కళ్లారా చూశారు. తెలంగాణలో పెద్ద సంఖ్యలో ఉన్న లింగాయత్, మరాఠాలకు కాంగ్రెస్ న్యాయం చేయలేదు. 26 బీసీ కులాలను కేంద్ర జాబితాలో చేర్చకుండా రాత్రికి రాత్రి ముస్లింలను ఓబీసీ జాబితాలో చేర్చింది. ఎస్సీ వర్గీకరణకు నేను అనుకూలం కేంద్రంలో భాజపా అధికారంలోకి వస్తేనే ప్రజల సంపదకు రక్షణ. అత్యయిక పరిస్థితి విధించిన చరిత్ర కాంగ్రెస్‌ది. రాజ్యాంగంలో మతపరమైన రిజర్వేషన్లకు తావులేదు. రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథంగా భావిస్తాం. రాజ్యాంగంపై, అంబేడ్కర్‌పై కాంగ్రెస్‌కు గౌరవం లేదు. తొలి ప్రధాని నెహ్రూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తే.. ఇందిరగాంధీ తూట్లు పొడిచారు. రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడింది భాజపా మాత్రమే' అని ప్రధాని మోదీ వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి అగ్రనేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, పార్టీ అభ్యర్థులు బిబి పాటిల్, రఘునందన్ రావులు పాల్గొన్నారు.

## అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ పార్టీ నిర్మాణం

మొదటి పేజీ తరువాయి...

చిప్ప అందించిన ఘనుడు కెసిఆర్ అన్నారు. మంగళవారం కూసుమంచిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయని ఆయన ఈరోజు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ.500 కే గ్యాస్ పథకాలు అమలు చేశామని తెలిపారు. రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. తాము వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ కట్టించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నామన్నారు. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ దేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

## రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

మొదటి పేజీ తరువాయి...

ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. సోమవారం ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు, మరో 26 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిరుడు ఏప్రిల్‌తో పోలిస్తే 4.5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గత ఏప్రిల్ 29న రాష్ట్ర సగటు అత్యధిక ఉష్ణోగ్రత 40.9 డిగ్రీలుగా రికార్డయింది. నిరుడు 11 జిల్లాల్లో 35 డిగ్రీలలోపు, 22 జిల్లాల్లో 35 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## అమిత్ షాను ఆవరించిన కేసీఆర్ ఆత్మ

వరంగల్, ఏప్రిల్30 (ప్రభాత ఉదయం): కేసీఆర్ ఆత్మ అమిత్ షాను ఆవహించిందని.. అందుకే తనపై ఢిల్లీలో కేసు పెట్టారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అమిత్ షా ఢిల్లీ నుంచి కాంగ్రెస్ భవన్ కు పోలీసులను పంపారని రేవంత్ రెడ్డి అన్నారు. పరకాల జన జాతర సభలో రేవంత్ రెడ్డి కేసీఆర్, నరేంద్ర మోదీలపై మండిపడ్డారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీల పక్షాన నిలబడితే గుజరాత్ పెత్తందారులు, ఢిల్లీ సుల్తాన్ లు కేసు పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కార్యకర్తలు అండగా నిలబడితే ఢిల్లీ అయినా గుజరాత్ అయినా భయపడే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర సంస్థలు అయిన ఈడీ, ఇన్కమ్ టాక్స్ లతో దాడులు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ పౌరుషం ఎవరి ముందు తల వంచేలా చేయబోదని అమిత్ షాను ఉద్దేశించి అన్నారు. ఢిల్లీ పోలీసులే కాదు, సరిహద్దుల సైన్యాన్ని దింపినా తెలంగాణకు ఎట్లా వస్తారో చూస్తానని రేవంత్ రెడ్డి సవాలు విసిరారు. నిజాం విముక్తి నుంచి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ పీడ అయిన కేసీఆర్ ను వదిలించుకున్నామన్నారు. ఓటర్లు చంద్రశేఖర్ రావు లాంటి పాము తోక, నడుముపై తొక్కారని.. అందుకే చిన్నగా పడగలేస్తుందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో జరగబోయే ఎన్నికలు ఫైన్స్ అని.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. నామా నాగేశ్వరరావుకు మద్దతుగా కేసీఆర్ చేసిన ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపైనా రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రంలో హంగ్ వస్తుందని నామా నాగేశ్వరరావు మంత్రి అవుతారంటే దాని అర్థం ఏమిటని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ వేరు వేరు కాదని రేవంత్ రెడ్డి అన్నారు. రెండు పార్టీల ఆలోచనలు, ఎన్నికల విధానం ఒక్కటేనని అన్నారు. ఆరూరి రమేష్ ను బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి పంపారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీని గెలిపించడానికి బీఆర్ఎస్ కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలారా మీ ఆత్మ గౌరవాన్ని బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని అన్నారు. కేసీఆర్ మాటలతో బీజేపీ బీఆర్ఎస్ పొత్తు స్పష్టమైపోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎన్నికల ముందు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుందని.. ఎన్నికల తర్వాత కేసీఆర్ తో పొత్తు పెట్టుకోబోతుందని రేవంత్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఏకమై బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్టే ఉందని అటు ఇటు ఎక్కుడు దిగుడే సరిపోతుందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను రెండు లక్షల మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. అంబేద్కర్ సిద్ధాంతాలను అవలంబిస్తూ కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు ఇచ్చింది కాబట్టే అనేక మంది దళిత, గిరిజనులు ప్రజాప్రతినిధులు అయ్యారని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు రిజర్వేషన్లు రద్దు చేస్తామని.. మాకు 400 సీట్లు ఇవ్వాలని కోరుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

## టెన్త్ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్‌లో కూడా బాలురు కంటే బాలికలు 6.74 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఈ సంవత్సరం 3927 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం 6 పాఠశాలల్లో మాత్రమే జీరో పాస్ పర్సెంటైల్ నమోదైంది.ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఇకపోతే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### తొమ్మిది మంది మావోలు హతం

నారాయణపూర్, ఏప్రిల్30 (ప్రభాత ఉదయం): ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు హతమైనట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో మహిళా దళ సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. సంఘటనా స్థలం నుంచి ఒక ఏకే 47తో సహా భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు, జిల్లా రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త భద్రతా బృందానికి మధ్య మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగినట్లుగా అధికారులు తెలిపారు. %నారాయణపూర్, కాంకేర్ సరిహద్దు ప్రాంతంలోని అబుజ్‌మర్‌లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు భద్రతా బలగాలు సోమవారం ఆపరేషన్ కోసం బయలుదేరాయి. టెక్‌మెటా, కాకూర్ గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో బలగాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. మహిళా మావోయిస్టులతో సహా మొత్తం తొమ్మిది మంది మావోల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని.. వాటి గుర్తింపు పనులు కొనసాగుతున్నాయని ఓ అధికారి తెలిపారు. మావోయిస్టుల శిబిరం నుంచి భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఓ ఏకే 47తో సహా నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారి తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు భారీగా ఎదురుదెబ్బ తగులుతున్నాయి. ఈ నెల ప్రారంభంలో కాంకేర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. మృతుల్లో సీనియర్ నేత శంకర్‌రావు సైతం ఉన్నారు. 16న బినాగుండ, కొరోనార్ గ్రామాల మధ్య హపటోలా అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో మావోయిస్టులు ఒకేసారి ఇంతమంది ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోవడం ఇదే తొలిసారి.



## పదేళ్లలో తెలంగాణకు ఇచ్చింది గాడిదగుడ్డు

మొదటి పేజీ తరువాయి...

పదేళ్లలో కరీంనగర్ గడ్డకు బండి సంజయ్ చేసింది ఏం లేదన్నారు. పార్లమెంట్ సాక్షిగా మోడీ.. తెలంగాణ ఏర్పాటును అవమానించారు. మోడీ తెలంగాణ తల్లిని అవమానిస్తుంటే.. బండి సంజయ్ చూస్తూ ఉండిపోయాడని మండిపడ్డారు.ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. 10 ఏళ్లు ప్రధానిగా ఉండి తెలంగాణకు మోదీ ఇచ్చిందేమి లేదన్నారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. కర్ణాటకకు చెంబు, ఏపీకి మట్టి, చెంబుడు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇవే మోదీ పదేళ్లలో ఇచ్చారని విమర్శించారు. 2014 లో సోనియమ్మ తెలంగాణకు ఇచ్చిన హామీలను మోదీ అమలు చేయలేదని ఆరోపించారు. జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ జన జాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిని సంపి బిడ్డను బతికించారని మోదీ పార్లమెంట్ సాక్షిగా అన్నారని.. నరేంద్ర మోదీ తెలంగాణను అవమానించినప్పుడు బండి ఎందుకు మౌనంగాఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు నిజామాబాద్ గుండు, కరీంనగర్ అరగుండు చేసిందేమి లేదని విమర్శించారు. ఇప్పుడు వచ్చి మాయమాటలతో తెలంగాణను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ చేతిలో కరీంనగర్, పాలమూరు జిల్లాలు బందీ అయ్యాయని విమర్శించారు. సెమీ ఫైల్స్ లో కేసీఆర్ ను ఓడించినట్టు ఫైనల్స్ లో బీజేపీ, నరేంద్ర మోదీని ఓడించాలని కోరారు. ఇకపోతే రిజర్వేషన్లపై బిజెపి కుట్ర చేస్తోందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు మోడీ, అమిత్ షాలు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. గత పదేళ్లలో పాలమూరు, కరీంనగర్ జిల్లాలు కెసిఆర్ చేతుల్లో బంది అయ్యాయని చెప్పారు. ఈ జిల్లాలకు కెసిఆర్ ఏం చేయలేదన్నారు. సెమీఫైనల్స్ లో కెసిఆర్ ను చిత్తుగా ఓడించారు.. ఇప్పుడు ఫైనల్లో మరోసారి చిత్తుగా ఓడించాలని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో జెడిఎస్ సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఇదిలా ఉంటే..ఈ పరిణామానికి ముందు ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. ఈ వివాదం వెనక కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియోల్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా.. అవి అతడివేనన్న ఆధారం ఏంటి.. అయినా సరే నైతికత ఆధారంగా చర్యలు ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేస్తోందన్న మాజీ సీఎం.. వీడియో క్లిప్పులు ఉన్న పెన్‌డ్రైవ్‌లు ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు పంపిణీ చేశారనే విషయాలపైనా దర్యాప్తు సాగాలన్నారు. 'అసలు ఈ వీడియోల వెనక ఉన్నది ఎవరు? వారు స్త్రీల పరిరక్షకులా అలాగే తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు' అని అన్నారు. ప్రజ్వల్‌పై అభియోగాలు వాస్తవమని తేలితే చట్టప్రకారం శిక్ష తప్పదని గతంలో వెల్లడించారు. కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ప్రస్తావించిన ఆయన.. భాజపాకు, ప్రధాని మోదీకి ఈ కేసుతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఇక దేవేగౌడకు, తనకూ ఈ కేసుతో ఎటువంటి సంబంధం లేదన్నారు. అయితే మహిళలతో అసభ్యకర వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రజ్వల్‌కు పార్టీ షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. 'ప్రజ్వల్ రేవణ్ణపై సిట్ దర్యాప్తును స్వాగతిస్తున్నాం. సిట్ విచారణ పూర్తయ్యే వరకు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మా పార్టీ జాతీయ అధ్యక్షుడికి సిఫార్సు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని జేడీ(ఎస్) కోర్ కమిటీ అధ్యక్షుడు జీటీ దేవెగౌడ తెలిపారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకమని పార్టీ పార్టీ అధినేత హెచ్‌డి కుమారస్వామి అన్నారు. ప్రస్తుతానికి ప్రజ్వల్ రేవణ్ణను సస్పెండ్ చేశామని. సిట్ విచారణ పూర్తయిన తర్వాత నిందితుడు అని తేలితే.. పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని ప్రకటించారు. మరోవైపు తన కొడుకు ప్రజ్వల్ రేవణ్ణతో పాటు తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని జేడీఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హెచ్ డీ రేవణ్ణ అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అభియోగాలు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. రేవణ్ణతో పాటు ఆయన తనయుడు ప్రజ్వల్ రేవణ్ణ వందలాది మంది మహిళలను లైంగికంగా వేధించినట్టు అనేక వీడియోలు బయటికొచ్చాయి. దీనిపై రేవణ్ణ విలేకర్లతో మాట్లాడారు. 'చట్టపరంగా దీనిని ఎదుర్కొంటాం. ఆ వీడియోలన్నీ నాలుగైదేండ్ల క్రితం నాటివి. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా వాటిని బయట పెట్టారు. చట్టప్రకారం వారిని చర్యలు తీసుకోనివ్వండి'అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ కాదు స్కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

రావని.. కేంద్ర విచారణ సంస్థలు బీజేపీ జేబు సంస్థలుగా మారిపోయాయని విమర్శించారు. మోదీ హయంలో సంపద విదేశాలకు తరలిపోతుందని చెప్పారు. రాజకీయ లాభం కోసమే లిక్కర్ స్కాం పేరుతో పార్టీలను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ మోదీ కల్పితమని.. దేశంలోని న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాదదని.. రాజ్యాంగాన్ని మార్చడంలో తప్పులేదని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతో ప్రజలు మోసపోయారని.. 12 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల టీమ్ అన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకట రమణ పదవీ విరమణ

బుద్వేల్, ఏప్రిల్30 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ పరిపాలన భవనంలో పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనేక సంవత్సరాలుగా వివిధ హోదాల్లో వెంకటరమణ విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను పలువురు విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు, బోధన, బోధనేతర సిబ్బంది కొనియాడారు. అనంతరం ఆయనను సత్కరించారు. ఇన్నాళ్ల ఉద్యోగ జీవితం తనకు తృప్తినిచ్చిందని వెంకటరమణ అన్నారు. వ్యవసాయ రంగానికి, రైతాంగానికి తనకు సాధ్యమైనంత రీతిలో సేవలు అందించగలిగానని వెంకటరమణ అన్నారు. ఇదే కార్యక్రమంలో మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన ఇంజనీరింగ్ విభాగం సూపరెండెంట్ కె. శ్రీనివాస్, ఆఫీస్ సభార్డినేట్ కె. సామయ్య ని కూడా అందరూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. వారు చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ వెంకట రమణ ను వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు జి పరమేశ్వర్, ఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



డాక్టర్ ఎం వెంకట రమణను సన్మానించి మెమోంటో అందచేస్తున్న డాక్టర్ పి. రఘురామి రెడ్డి, డాక్టర్ సీమ తదితరులు



డాక్టర్ ఎం వెంకట రమణ ను సన్మానిస్తున్న వర్శిటీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు జి. పరమేశ్వర్, ఎం. ప్రవీణ్ కుమార్ లు

**ఇన్చార్జి రిజిస్ట్రార్ గా డాక్టర్ రఘురామి రెడ్డి :** ఫుల్ అడిషనల్ చార్జ్ రిజిస్ట్రార్ గా ప్రస్తుతం వర్సిటీలో పరిశోధనా సంచాలకులుగా ఉన్న డాక్టర్ పి. రఘురామి రెడ్డి ని నియమిస్తూ ఇన్చార్జి ఉపకులపతి ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారని వెంకటరమణ ప్రకటించారు.



విశాల్ - విజయ వివాహ వేడుక సందర్భంగా ముసుగు తీస్తున్న వరుడు విశాల్



విశాల్ - విజయ వివాహ వేడుకలో దైవ సేవకులు



వదు వరులతో రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతిలు



ప్రమాణాలు చేస్తున్న విశాల్ - విజయ లు

# ఘనంగా విశాల్-విజయల పెళ్లి వేడుక

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ వాస్తవ్యులు మొరిగళ్ల సరళ, కీర్తిశేషులు మొరిగళ్ల రత్నాకర్ ల పెద్ద కుమారుడు విశాల్ వివాహము మంగళవారం అనంతపురం స్టాలిన్ నగర్ వాస్తవ్యులు తాత బండి శుభాకర్ - అమ్మమ్మ కమలమ్మ ల మనుమరాలు బాతు ఆనందరాజు - లిల్లీ ల కుమార్తె విజయ తో ఘనంగా జరిగింది. వివాహ వేడుకను రాజేంద్రనగర్ మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ జరిపించారు. ఆదిబట్ల రాక్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ వి. సువర్ణ రాజు అధ్యక్షత వహించారు. వివాహం సందర్భంగా బైబిల్ సందేశాలను అనంతపూర్ కు చెందిన ఎల్ ఈ ఎఫ్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ చార్లెస్ సామ్యూల్ అందచేశారు. వివాహ వేడుకలో అనంతపూర్ కు చెందిన దైవ సేవకులు పాస్టర్ ఐజయ, రెవరెండ్ చరణ్ తేజ్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి మోజెస్, సిస్టర్ రిబ్కా సామ్యూల్, రాజేంద్రనగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ కె. నతానియెల్, రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ కె. సుందర్ పాల్, ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఎ. మనోహరం, ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కోశాధికారి రెవరెండ్ జే పీ పాల్, సేవకులు పాస్టర్ పాలమాకుల మధు, రెవరెండ్ జాన్ వెస్లీ, పాస్టర్ నీల్ హామ్ స్ట్రాంగ్, పాస్టర్ పైడి రాజు లు పాల్గొన్నారు.

### వివాహ వేడుకకు హాజరైన వేలాదిమంది స్నేహితులు, బంధువులు

ఉప్పర్ పల్లి సామ దామోదర్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన విశాల్ - విజయ వివాహ వేడుకకు వేలాది మంది స్నేహితులు, బంధువులు హాజరైనారు. వివాహ వేడుకలో ఏర్పాట్లను విశాల్ తల్లి సిస్టర్ ఎం. సరళ, విజయ పిన్ని సిస్టర్ కెజియా , విశాల్ సోదరుడు నిహాల్ లు పర్యవేక్షించారు. వివాహానికి హాజరైన దైవ సేవకులకు, బంధువులు, స్నేహితులకు పెళ్లి కుమారుడు విశాల్ సోదరుడు నిహాల్ ధన్యవాదాలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న విశాల్ - విజయ లు



వదు వరులు విశాల్ - విజయ లను ఆశీర్వదిస్తున్న దైవ సేవకులు



వివాహం జరిపిస్తున్న మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్



బైబిల్ సందేశాలను అందచేస్తున్న అనంతపూర్‌కు చెందిన ఎల్ ఈ ఎఫ్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ చార్లెస్ సామ్యూల్



వదు వరులతో కుటుంబ సభ్యులు, బంధువులు



వందన సమర్పణ చేస్తున్న నిహాల్



ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సంరెడ్డి సాకేత్ రెడ్డి, తదితరులు

# 10వ తరగతి పరీక్ష ఫలితాలలో పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం) : 10వ తరగతి పరీక్ష ఫలితాలలో రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ టిఎన్జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్ లో గల పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు . పాఠశాలలో 85 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా వారిలో 25 మంది విద్యార్థులు 9 జీపీఏ కంటే ఎక్కువ మార్కులు సాధించారు. 54 మంది విద్యార్థులు 8 జీపీఏ కంటే ఎక్కువ మార్కులు, 77 మంది విద్యార్థులు 7 జిపిఏ కంటే ఎక్కువ మార్కులు సాధించి తమ సత్తా చాటారు. పాఠశాలకు చెందిన చింతకింది శశాంక్ 10 జిపిఎస్ స్కోర్ తో టాపర్ గా నిలిచారు. దీపిక నాయక్ , శుభం సారంగీ లు 9.8 జీపీఏ సాధించారు. 10వ తరగతి టాపర్లకు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సంరెడ్డి సాకేత్ రెడ్డి రూ.10 వేల చెక్కును పారితోషికంగా అందజేశారు . కార్యక్రమంలో ప్రిన్సిపల్ తృప్తి పాటిల్, అదనపు ప్రిన్సిపాల్ భత్తుల సుదీర్ లు పాల్గొన్నారు.



ఎన్. కీర్తన



ఎం. మమత

# 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఆదర్శ విద్యాలయ హై స్కూల్, విద్యార్థుల ప్రతిభ

### 10 జీపీఏ సాధించిన ఎన్ కీర్తన, ఎం మమత
### అభినందించిన కరస్పాండెంట్ జి శరవన్ కుమార్

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం) : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్, విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఎన్ కీర్తన, ఎం మమత లు 10 జీపీఏ సాధించి టాపర్ లు గా నిలిచారు. వారిని పాఠశాల కరస్పాండెంట్ జి శరవన్ కుమార్ - కళ్యాణీ లు అభినందించారు. పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు 9 జీపీఏ కంటే ఎక్కువ మార్కులు సాధించారని కరస్పాండెంట్ శరవన్ కుమార్ తెలిపారు. వారిలో షణ్ముఖ ప్రియ, అవంతిక, సంగమ్మ, చందన ,కావేరి, మధుప్రియ, తన్మయి, సాదిక, జ్ఞాన చరిత, శరణ్య, సుప్రియ, సాయి జోష్ణ , భవ్య, శీతల్, జమున , సాయి మేఘన, దుర్గాప్రసాద్ , కీర్తన, గంగ లు ఉన్నారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలకు చెందిన జి సుబ్బారావు , ఎం రాంబాబు యాదవ్, ప్రిన్సిపాల్ గిరిజా దేవి, వైస్ ప్రిన్సిపల్ అఫ్సర్ షాహీన్ లు అభినందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

# 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్తాపూర్ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం) : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన అత్తాపూర్ శ్రీ చైతన్య విద్యార్థులు. పాఠశాలకు చెందిన నలుగురికి పది జీపీఏ, ఐదుగురికి 9.8 జిపిఏ, ఆరుగురికి 9.7 జీపీఏ , 32 మంది విద్యార్థులకు పైగా 9 జిపిఏ లు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను పాఠశాల ప్రిన్సిపల్ ఎన్. పుష్ప, ఏజీఎం శివరామకృష్ణ, కోఆర్డినేటర్ రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# 10వ తరగతిలో టాపర్‌గా నిలచిన కప్పె మనస్విని



బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ శాంతి నగర్ వాస్తవ్యులు కప్పె సుధ - కప్పె రమేష్ ల కుమార్తె కప్పె మనస్విని 10వ తరగతి లో టాపర్ గా నిలిచింది. మనస్విని కి 10/10 జీపీఏ వచ్చింది. దీంతో తల్లిదండ్రులు, బంధువులు, కాలనీ వాసులు మనస్విని ని అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

# చేవెళ్లలో కమలం చరిత్ర సృష్టించాలి

### బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్లో భారీ మెజార్టీ సాధించి కమలం చరిత్ర సృష్టించాలని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ లోని బిజెపి కార్యాలయంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ మహిళా మోర్చా సమావేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఇందిరా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ పాల్గొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ఓటర్ల లో సగం భాగం ఉన్న మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలు కమలం కు ఓటు వేసే విధంగా పని చేయాలన్నారు. మహిళలకు ఉజ్వల ఫ్రీ గ్యాస్ ,భేటి బచావో భేటి పడావో. సుకన్య సమృద్ధి ,ముద్ర రుణ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే వారం రోజుల లో చేవెళ్ళ పార్లమెంట్ మహిళా సదస్సు నిర్వహించ బోతున్నమన్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనాలన్నారు. అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి మహిళ మోర్చా జిల్లా కార్యదర్శి ఎం వనితా రెడ్డి. జిల్లా కార్యవర్గ సభ్యురాలు నాగమణి. డాక్టర్ అనురాధ. డివిజన్ అధ్యక్షుడు జి బాబురావు,డివిజన్ అధ్యక్షులు జి. పద్మావతి, ఉమా, శివలీల, కుమారి, సరితా రెడ్డి ,స్వప్నా రెడ్డి, కవిత పాల్గొన్నారు.



ఎస్ఎస్‌సి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థుల చేత కేక్ కట్ చేయిస్తున్న నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు

# ఎస్ఎస్‌సి ఫలితాల్లో "నారాయణ" విధ్యార్థుల ప్రభంజనం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం): పదవ తరగతి ఫలితాలలో అత్తాపూర్ నారాయణ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారని ఆ సంస్థ జోనల్ ఎజిఎం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మొత్తం 55 విద్యార్థులుండగ అందులో 4 విద్యార్థులు 10 జిపిఏ, 31 మంది విద్యార్థులు 9 కి పైన జి పి ఏ ను సాధించారని ఆయన తెలిపారు. ఇంతటి అద్బుతమైన ఫలితాలు సాధించడానికి కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విధ్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికను రూపొందించి జాతీయ స్థాయి పోటి పరిక్షలకు కూడ సులువుగా అర్థమయ్యేట్టు భోదించడమే అని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించింది విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజియం శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపల్ మధుమతి, వైస్ ప్రిన్సిపల్ తులసి, ఏఓ సుదర్శన్, గణేష్, మల్లికార్జున్, వినయ్,మానస, శ్రీదేవి, వెంకటలక్ష్మి, యాకూబ్ ఉన్నీస , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..



# కాంగ్రెస్ పార్టీతోనే చేవెళ్ల అభివృద్ధి సాధ్యం

### మీ సేవకుడైన మా నాన్నను గెలిపించండి
### రంజిత్ రెడ్డి తనయుడి ప్రచారం

రాజేంద్రనగర్,ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,తన తండ్రి రంజిత్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన తనయుడు ఆర్యన్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా డెయిరీ డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,టీపీసీసీ సెక్రటరీ సానెం శ్రీనివాస్ గౌడ్,మైలార్ దేవుపల్లి డివిజన్ ఎన్నికల కోఆర్డినేటర్ సామ ఇంద్రపాల్ రెడ్డి,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుంజయ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్,నేతాజీ నగర్ వెంకటే శ్వర కాలనీ,బుద్వేల్,రైల్వే స్టేషన్ తది తర ప్రాంతాల్లో మంగళవారం ఇం టింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యన్ రెడ్డి నాయ కులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓట్ల కోసం వీధుల్లో రంజిత్ రెడ్డి తనయుడు చమటోడుస్తున్నారు.తన తండ్రికి ఓటు వేసి మరోసారి గెలిపించాలని ఆర్యన్ రెడ్డి ఓటర్లును కోరారు.నిస్వార్థంతో సేవ చేస్తున్న తన తండ్రిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ప్రాధేయపడ్డారు.ఈ సందర్భంగా ఆర్యన్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని,రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు.పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందని,సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు.కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, సంక్షేమమనే మాటే మరిచారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనూ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షులు ఖలీద్,కవిత రెడ్డి,గోపాల్,శ్రీనివాస్ గుప్త,బ్రహ్మచారి,పి.గోపాల్,నరసింహ యాదవ్,ఇ. సతీష్,కిషోర్,సునీత,రాజీరెడ్డి,సువర్ణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం



మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యాన్ రెడ్డి తో కలసి ప్రచారం చేస్తున్న బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సామ ఇంద్రపాల్ రెడ్డి లు



శివరాంపల్లి లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం): కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి కుమారుడు ఆర్యాన్ రెడ్డి తో కలిసి మంగళవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని శ్రీరామ్ నగర్ , వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్ , బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలలో ఆయన ప్రచారం నిర్వహించారు . ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు సానెం శ్రీనివాస్ గౌడ్, మైలార్దేవుపల్లి డివిజన్ ఎన్నికల కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్ లు పాల్గొన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ రంజిత్ రెడ్డిని అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ద్వారానే పేద , మధ్య , బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

### శివరాంపల్లి లో....

శివరాంపల్లి బస్తీలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కొరని బాల్ రాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యాన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె ఎస్ దయానంద్, కొరని శ్యామ్, భరత్ రెడ్డి, సాయి ముదిరాజ్, పెండ్యాల శ్రీధర్, సిహెచ్ అమర్నాథ్, కోరని నరేందర్, కోరని పాండు, పి ఉమామహేశ్వరి , గుంటి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా




ఉప్పర్ పల్లి లోని కోర్టు వద్ద న్యాయవాది, స్థానిక బిజెపి నాయకులతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి



కోర్టు లోని క్యాంటీన్లో న్యాయవాదులతో ముచ్చటిస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**రాజేంద్రనగర్ కోర్ట్ న్యాయవాదులు కొండాకు సంఘీభావం**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజేంద్రనగర్ అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ మిద్దె సుదర్శన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ కోర్ట్ న్యాయవాదులతో కలిసి ఎలక్షన్ ప్రచారం లో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... న్యాయవాదుల న్యాయపరమైన డిమాండ్ లను నా పరిధిలో ఉంటే కచ్చితంగా పరిష్కరిస్తా ను అన్నారు. అడ్వొకేట్స్ ప్రొటెక్షన్ ఆక్ట్ ,పెర్మనెంట్ కోర్ట్ బిల్డింగ్ కొరకు సహకరిస్తానన్నారు..ఈ సమావేశంలో న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి ,రాజు గౌడ్ , ప్రసాద్ రెడ్డి , కొంగళ్ళ నవీన్ , కోరని క్రాంతి ,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి లతో పాటు భారీ సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు .



కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి సంఘీభావం తెలుపుతున్న న్యాయవాదులు



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బిజెవైఎం నాయకులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన యాదయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై సోమవారం రాత్రి తుది శ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మంగళవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి యాదయ్య భౌతికాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ బిజెపి డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, నీలం సంతోష్ లతో కలిసి అంత్యక్రియలకు ఆర్థికస్థాయాన్ని అందించారు.




## అన్ని వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ

**నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్**

**సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోను విజయవంతం చేయండి...**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో నేడు సాయంత్రం 6 గంటలకి జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో, మూసాపేటలో కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయుటకు బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పాంచ్ న్యాయ్ గ్యారంటీలతో దేశంలో అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పనిచేస్తుందని, కాంగ్రెస్ కు ఓటు వేసి మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ని ఎంపీగా గెలిపించినట్లే సునీతమ్మకు కూడా కూకట్ పల్లి ప్రజలు భారీ మెజారిటీ అందించాలన్నారు. తెలంగాణకు బిజెపి ఏం చేసిందని ఓట్లు వేయాలని ప్రశ్నించారు. రేపు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పెద్ద షాపూర్‌లో పెన్షన్ల పంపిణీలో జాప్యం

**మండుటెండలో అవస్థలు పడుతున్న వృద్ధులు**

శంషాబాద్, ఏప్రిల్ 30,( ప్రభాత ఉదయం) వృద్ధులు. వికలాంగులు. ఒంటరి మహిళలకు ప్రతినెలా ఇచ్చే పించన్ల పంపిణీలో సిబ్బంది అలసత్వం కారణంగా వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెల పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలకు పెన్షన్లను అందజేస్తుంటారు . కాగా ఈనెలలో మూడు రోజులుగా వారిని ఇబ్బందులు గురి చేస్తున్నారని స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా అనేక మంది వృద్ధులు మండుటెండలో ఇక్కడికి వచ్చి పడిగా పూలు కాస్తున్నారని అన్నారు. సకాలంలో వారికి పెన్షన్ డబ్బులను అందజేయడంలో పంపిణీ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం కారణంగా వృద్ధులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. మంగళవారం సాయంత్రం వరకు వేచి చూసిన పెన్షన్ డబ్బులు అందకపోవడంతో వారు నీ తీవ్ర నిరాశతో తిరిగి వెళ్లారు. ఎండలు తీవ్రతి తీవ్రంగా ఉన్న ప్రస్తుత తరుణంలో ఎవరు బయటికి రావద్దని ఓవైపు ప్రభుత్వం ప్రకటనలు చేస్తుండగా మరోవైపు వృద్ధులను మూడు రోజులుగా ఇక్కడికి వస్తున్న పెన్షన్ డబ్బులు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.



## స్థానికుడైన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి

**చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ పద్మావతి అనంతరెడ్డి**


శంషాబాద్, ఏప్రిల్ 30( ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్థానిక నాయకుడు సౌమ్యుడు అయిన కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ గుర్రం పద్మావతి అనంతరెడ్డి పిలుపునిచ్చారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరి అపర్ణ రెడ్డి మంగళవారం చిన్న గోల్కొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పద్మావతి అనంతరెడ్డి నివాస గృహానికి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాము కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ఎంపీ రంజిత్ రెడ్డి నియోజకవర్గానికి ఇలాంటి సేవలు చేయలేదని చిన్న గోల్కొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు కట్టించాలని ఐదు సార్లు కోరినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించలేని ఎంపీ నియోజకవర్గానికి ఎలా సేవలందిస్తాడని ఆయన ప్రశ్నించారు. వరంగల్ నుండి వచ్చి ఇక్కడ పోటీ చేస్తున్న ఆయనకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అనంతరెడ్డి సూచించారు. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.




## కాంగ్రెస్ పార్టీ నాయీబ్రాహ్మణ కుటుంబాలకు అన్నివిధాల అండగా ఉంటుంది

**నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ నాయి బ్రాహ్మణులు కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి తనవంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సోదరుల ఆత్మీయ సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మరేళ్ల శ్రీనివాస్, ఏకాంత్ గౌడ్, బాష్పక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## ఎయిర్ పోర్టు సమీపంలో పారిశ్రామిక వ్యర్థాలను దగ్ధం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**గుర్రం చిన్న అనంతరెడ్డి**

శంషాబాద్, ఏప్రిల్ 30( ప్రభాత ఉదయం) శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి సమీపంలో పారిశ్రామికవేర్థాలను దగ్ధం చేస్తున్నారని చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ గుర్రం పద్మావతి చిన్నానంతరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న గోల్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని సయ్యద్ గూడ భూములలో కొందరు వ్యక్తులు దూరప్రాంతాల నుండి తీసుకువచ్చిన పారిశ్రామిక వ్యర్థాలను కుప్పలుగా వేసి తగలబెడుతున్నారని అన్నారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ చర్యల కారణంగా స్థానికంగా ఉండే ప్రజలు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. వ్యర్థాలను దగ్ధం చేయడం వల్ల వస్తున్న వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించారు. ముఖ్యంగా ఎయిర్ పోర్టు సమీపంలో విమానాలు లాండింగ్ అయ్యే ప్రాంతాలలో రన్వేకు సమీపంలో ఉన్న భూములలో ఈ జ్యూస్ చర్యలు జరుగుతుండడంతో విమానాలకు కూడ ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకొని పారిశ్రామిక వ్యర్థాలను తరలిస్తూ దగ్ధం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అనంతరెడ్డి డిమాండ్ చేశారు.

## పదవ తరగతి ఫలితాలు

గద్వాల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం) రాష్ట్ర విద్యాశాఖ అధికారులు విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జోగులాంబగద్వాల జిల్లా వ్యాప్తంగా 7175 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరైతే 5839 మంది విద్యార్థులు 81.38%ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలురు 3512 కు గాను 2763 , బాలికలు 3663 కు గాను 3076 ఉత్తీర్ణత సాధించగా, బాలురు 78.67% బాలికలు 83.97% ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి పరీక్షలో 1336 ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.




ఏసీటీసీలో మాస్టర్ ఆఫ్ డివినిటీ లో పట్టా అందుకుంటున్న ప్రేమ కుమారీ




నగదు పారితోషికాన్ని అందుకుంటున్న ప్రేమ కుమారీ

## మాస్టర్ ఆఫ్ డివినిటీలో డిగ్రీ పట్టా అందుకున్న ప్రేమ కుమారీ

బుద్వేల్, ఏప్రిల్30(ప్రభాత ఉదయం) : నగరంలోని ఆంధ్ర క్రిస్టియన్ తీయాలజికల్ కాలేజ్( ఏసీటీసీ) లో మూడు సంవత్సరాల పాటు మాస్టర్ ఆఫ్ డివినిటీ కోర్స్ పూర్తి చేసిన జూబ్లీహిల్స్ కు చెందిన ప్రేమ కుమారి మంగళవారం డిగ్రీ పట్టా ను అందుకున్నారు. మాస్టర్ ఆఫ్ డివినిటీలో ఆమె చూపిన అత్యంత ప్రతిభను గుర్తించిన ఏ సి టి సి కళాశాల యాజమాన్యం ఆమెకు గోల్డ్ మెడల్ ను బహుకరించి నగదు పారితోషికాన్ని అందజేశారు. డాక్టర్ ప్రేమ కుమారి ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి పశు వైద్య విద్యలో డిగ్రీ పొందారు. అనంతరం ఆమె బ్యాంకింగ్ రంగంలో సేవలను అందించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆమె క్రైస్తవ ఆధ్యాత్మిక సేవలో పాలుపంచుకుంటున్నారు. ప్రస్తుతం ఆమె ఏసీటీసీ కళాశాలలో మాస్టర్ ఆఫ్ డివినిటీ కోర్సును పూర్తి చేసి డిగ్రీ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నారు.



పదవి విరమణ చేసిన లైన్ మాన్ శ్యాం రావు దంపతులను సన్మానిస్తున్న కంపెనీ 1104 అదనపు సెక్రటరీ ఎం భాస్కర్ రెడ్డి

## విధి నిర్వహణలో లైన్ మాన్ శ్యామ్ రావు బాధ్యతాయుతంగా పనిచేశారు

**సైబర్ సిటీ ఎం ఆర్ టి డి ఈ సుబ్బారెడ్డి**

గండిపేట, ఏప్రిల్ 30(ప్రభాత ఉదయం): ఉద్యోగుల బాధ్యతాయుత సేవలే సంస్థకు మంచి పేరు వస్తుందని విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ ఎంఆర్ టి డివిజన్ డివిజనల్ ఇంజనీర్ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఇబ్రహీం భాగులోని విద్యుత్ కార్యాలయంలో ఎమ్ ఆర్ టి లో లైన్మెన్ గా పనిచేస్తున్న సి శ్యామ్ రావు పదవి విరమణ చేసిన కార్యక్రమంలో డిఈ సుబ్బారెడ్డి, కంపెనీ 1104 యూనియన్ అదనపు సెక్రటరీ ఎం భాస్కర్ రెడ్డి తో కలిసి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ... యాజమాన్యం ఆదేశానుసారం పనిచేస్తూ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందిస్తూ సంస్థ కు మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు., 1104 యూనియన్ కంపెనీ అదనపు సెక్రటరీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఆఫీస్ ఎం ఆర్ టి యూనిట్ సభ్యులు , విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం ఇబ్రహీంభాగ్ డివిజన్ యూనిట్ సభ్యులు , ఇతర ఉద్యోగులు పై కార్యక్రమానికి హాజరయ్యారు. శ్యామ్ రావు పదవి విరమణ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు రత్నం, పరబ్రహ్మ మూర్తి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ హరీష్ కుమార్, గౌస్, సిబ్బంది బాబురావు,సాయి మాధవ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు షాక్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి , విట్టల్ కాంగ్రెస్ పార్టీలో చేరిక...**

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగదీశ్వర్ గౌడ్...**



కూకట్‌పల్లి, ఏప్రిల్ 30 (ప్రభాత ఉదయం): శేరిలింగంపల్లి నియోజకవర్గ, కూకట్ పల్లి అస్ బెస్ట్ ఆఫ్ కాలనీలో బిర్లా కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సుమారు 500 మంది ప్రజా నాయకుడి వెంటే నడుస్తామని, కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం అని గ్రహించి మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురేస్తామని, పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరి కృషి రేపటి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మరేళ్ల శ్రీనివాస్, ఏకాంత్ గౌడ్, బాష్పక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.